మునిసిపల్ కమిషనర్, కలకత్తా మునిసిపల్ కార్పొరేషన్ మరియు ఇతరులు

వర్సెస్

పిజుష్ కాంతి దాస్ మరియు మరొకరు.

జనవరి 22, 1996

[K.రామస్వామి మరియు G.B.పట్టనాయిక్, న్యాయమూర్తులు]

సేవా చట్టము:

బెంగాల్ మునిసిపల్ చట్టము, 1932:

సెక్షన్స్ 120 (2) మరియు (2A):–నోటిఫికేషన్ తేదీ 21.12.1983, 29.6.1985 తేదీగల సర్క్యులర్ నెం.31: కలకత్తా మునిసిపల్ కార్పొరేషన్ నందు జాదవ్పూర్, సౌత్ సబర్బన్ మరియు గార్డెన్ రీచ్ మునిసిపాలిటీల విలీనం – మునుపటి మునిసిపల్ యూనిట్లలోని ఉద్యోగులను వారి జీతం మరియు విధుల స్వభావం ఆధారంగా కార్పొరేషన్ కింద పోల్చదగిన పోస్టులు మరియు వేతన శ్రేణిలలో (పే స్కేలు) నియమించడం – పూర్తిగా సమర్థనీయమని పరిగణించబడింది.

భారత రాజ్యాంగం, 1950:

ఆర్టికల్ 14, 15 – కలకత్తా మునిసిపల్ కార్పొరేషన్ నందు జాదవ్పూర్, సౌత్ సబర్బన్ మరియు గార్డెన్ రీచ్ మునిసిపాలిటీల విలీనం – మునుపటి మునిసిపాలిటీలలోని ఉద్యోగులను పోల్చదగిన పోస్టులలో నియమించడం మరియు మునుపటి మునిసిపాలిటీలలో వారి జీతం మరియు విధుల స్వభావాన్ని దృష్టిలో ఉంచుకుని కార్పొరేషన్ కింద వేతన ప్రమాణాలు–ఏకపక్షంగా లేదా అహేతుకంగా జరగలేదు.

కలకత్తా మునిసిపల్ కార్పొరేషన్ చట్టం, 1980 యొక్క నిబంధనల ప్రకారం కలకత్తా మునిసిపల్ కార్పొరేషన్ తేదీ 4.1.1984 నుండి ఏర్పాటు చేయబడింది, దీనిలో పూర్వపు కలకత్తా కార్పొరేషన్ మరియు జాదవ్పూర్ మునిసిపాలిటీ, సౌత్ సబర్బన్ మునిసిపాలిటీ మరియు గార్డెన్ రీచ్ మునిసిపాలిటీ అనే మరో మూడు మునిసిపాలిటీలు ఉన్నాయి, మొత్తం నాలుగు మునిసిపాలిటీల ఉద్యోగులను విలీన తేదీకి ముందు సంబంధిత మునిసిపాలిటీలో అమలులో ఉన్న అదే నియమ నిబంధనలు మరియు నిబంధనలపై కార్పొరేషన్ స్వాధీనం చేసుకుంది. సిబ్బంది విధానంలో అసమానత మరియు మునుపటి

మునిసిపాలిటీల పనితీరులో వ్యత్యాసాన్ని దృష్టిలో ఉంచుకుని, విలీనం చేయబడిన మునిసిపాలిటీలను తగు విధముగా నియమ నిబంధనలను రూపొందించే వరకు కార్పొరేషన్ కింద 'యూనిట్లు' గా గుర్తించారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్, 120(2) మరియు (2A) సెక్షన్ల కింద అధికారాలను ఉపయోగించి, పూర్వపు గార్డెన్ రీచ్ మునిసిపాలిటీ ఉద్యోగులకు ఏర్పాట్లు చేస్తూ 21.12.1983 నాడు నోటిఫికేషన్ జారీ చేశారు, దీనికి సంబంధించి 29.6.1985 తేదీన సర్క్యులర్ నంబర్.31 లో మూడు యూనిట్ల అధికారులు మరియు ఉద్యోగులు, అనగా, జాదవ్పూర్, సౌత్ సబర్బన్ మరియు గార్డెన్ రీచ్ యొక్క మునుపటి మునిసిపాలిటీలు, 3.1.1984 న సేవలో ఉండి, ఇప్పటి వరకు కొనసాగిన వారిని కార్పొరేషన్ కింద పోల్చదగిన పోస్టులు మరియు వేతన ప్రమాణాల(పే స్కేలు)లో ఉంచుతారు. కార్పొరేషన్ కింద 4 వర్గాల విద్యా అధికారులు ఉండేవారు, అంటే అసిస్టెంట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యొక్క వేతన శ్రేణి రూ.610-1270, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యొక్క వేతన శ్రేణి రూ.540-1470, విద్యాశాఖ అధికారి యొక్క వేతన శ్రేణి రూ.660-1600 మరియు సీనియర్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యొక్క వేతన శ్రేణి రూ.1100-1900. మునుపటి గార్డెన్ రీచ్ మున్సిపాలిటీలో రూ.380-910 తక్కువ వేతనంతో ఎడ్యుకేషన్ ఇన్చార్జిగా పనిచేస్తున్న ప్రతివాది నెం.1 విలీనం తర్వాత, ఎడ్యుకేషన్ ఆఫీసర్ 'యూనిట్' అనే హోదాతో, కార్పొరేషన్లో అసిస్టెంట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్కు ఆమోదయోగ్యమైన వేతన శ్రేణి రూ.610-1270 వరకు ఇవ్వబడినాడు.

తాను ఎడ్యుకేషన్ ఆఫీసర్ కూడా అయినందున, కార్పొరేషన్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కు తగిన రూ.660-1600 వేతన శ్రేణికి అర్హుడనని పేర్కొంటూ ప్రతివాది నెం.1 హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ రిట్ పిటిషన్ను హైకోర్టు అనుమతించింది. కార్పొరేషన్ యొక్క లెటర్స్ పేటెంట్ అప్పీల్ కొట్టివేయబడింది. దీనితో భాదితులైన కార్పొరేషన్ ప్రస్తుత ఈ అప్పీల్ను దాఖలు చేసింది.

అప్పీలును అనుమతిస్తూ, ఈ కోర్టు

నిర్ణయం: మునుపటి గార్డెన్ రీచ్ మునిసిపాలిటీలో ప్రతివాది పొందుతున్న వేతనాన్ని మరియు అతని విధుల స్వభావాన్ని పరిగణనలోకి తీసుకుంటే, 29.6.1985 తేదీగల సర్క్యులర్ నంబర్ 31 ని వర్తింపజేయడం ద్వారా అసిస్టెంట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ తో పోల్చదగిన అతని వేతనాన్ని నిర్ణయించడం ఏకపక్షంగా లేదా అహేతుకమైనదిగా చెప్పలేము, మరోవైపు, దానిలో ఉన్న నిర్ణయం పూర్తిగా సమర్థనీయమని భావించాలి. ప్రతివాదికి ఎడ్యుకేషన్ ఆఫీసర్ 'యూనిట్' హోదాతో రూ.610-1270 ల

వేతన శ్రేణిని మంజూరు చేశారు. విలీనానికి ముందు, ప్రతివాది వేతన శ్రేణి(రూ.380-910) కార్పొరేషన్ పరిధిలోని అసిస్టెంట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కంటే చాలా తక్కువ. ప్రతివాది యొక్క దావాను అనుమతించడంలో హైకోర్టు పొరపాటు చేసింది, ఎందుకంటే అటువంటి ఆదేశం ద్వారా ప్రతివాది రెండు క్రమనుగర శ్రేణుల (హైరార్కీ) ద్వారా పదోన్నతి పొందడమే కాకుండా అతను కార్పొరేషన్ క్రింద ఉన్న ఇతర డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ను కూడా అధిగమిస్తాడు. [835 - H, 836-A, B, 835-G]

సివిల్ అప్పీలేట్ అధికార పరిధి: సివిల్ అప్పీల్ నెం.2202/1996.

O. ఉత్తర్వు నెం.146/1993 నందు కలకత్తా హైకోర్టు తేదీ 11.7.95 నాడు ఇచ్చిన తీర్పు మరియు ఉత్తర్వు నుండి.

తపస్ రాయ్ మరియు L.C.అగ్రవాలా, అప్పీలుదారుల తరపున.

N.R.చౌదరి, A.L.బసు మరియు సోమనాథ్ ముఖర్జీ, ప్రతివాదుల తరపున.

న్యాయస్థానం యొక్క తీర్పు వెలువరించినవారు

G.B.పట్టనాయిక్, న్యాయమూర్తి. అనుమతి మంజూరు చేయబడింది.

రిట్ పిటిషన్ నెం.10421(W)/1988 నందు సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును అనుసరించి లెటర్స్ పేటెంట్ అప్పీల్ లో కలకత్తా హైకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా ఈ అప్పీల్ దాఖలైంది. పరిశీలన కోసం తలెత్తే ప్రశ్న ఏమిటంటే, ఏ సూత్రాన్ని అనుసరించి కలకత్తా మునిసిపల్ కార్పొరేషన్ కింద విద్యా అధికారి యొక్క వేతన శ్రేణి అయిన 660-1600 వేతన శ్రేణికి ప్రతివాది నెం.1 కి అర్హత ఉంటుందని హైకోర్టు ఆదేశించినందున, 'సమాన పనికి సమాన వేతనం' అను సూత్రం ఈ కేసుకు వర్తిస్తుందా?

కలకత్తా మునిసిపల్ కార్పొరేషన్ చట్టము, 1980 లోని నిబంధనలు ప్రకారం కలకత్తా మునిసిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయబడింది, ఇది 4.1.1984 నుండి అమలులోకి వచ్చింది. పైన పేర్కొన్న కార్పొరేషన్ ఏర్పాటుకు ముందు, కలకత్తా మునిసిపల్ చట్టము, 1951 కింద కలకత్తా కార్పొరేషన్ మనుగడలో ఉంది మరియు జాదవ్పూర్ మునిసిపాలిటీ, సౌత్ సబర్బన్ మునిసిపాలిటీ మరియు గార్డెన్ రీచ్ మునిసిపాలిటీ అని పిలువబడే మరో మూడు మునిసిపాలిటీలు బెంగాల్ మునిసిపల్ చట్టము కింద ఏర్పాటు చేయబడ్డాయి. డిసెంబర్ 21,1983 తేదీగల నోటిఫికేషన్ ద్వారా గవర్నర్, బెంగాల్ మునిసిపల్ చట్టము, 1932 లోని సెక్షన్ 120 లోని సబ్ సెక్షన్ (2) తో చదవబడిన, సబ్ సెక్షన్

(2A) ద్వారా ఆయనకు ఏర్పరచబడిన అధికారాన్ని వినియోగించుకుని, మునుపటి గార్డెన్ రీచ్ మునిసిపాలిటీ ఉద్యోగుల కోసం ఏర్పాట్లు చేశారు. ప్రతివాది 380-910 వేతన శ్రేణి ద్వారా ఎడ్యుకేషన్ ఇన్చార్జ్ గా పనిచేస్తున్నారని అంగీకరించారు. 1983 డిసెంబర్ 21 నాటి నోటిఫికేషన్లో, గార్డెన్ రీచ్ మునిసిపాలిటీ కమిషనర్ యొక్క పౌర సేవల ఉద్యోగులను కొనసాగించడానికి, పేర్కొన్న తేదీన మరియు అప్పటి నుండి కార్పొరేషన్ స్వాధీనం చేసుకోవాలని మరియు తదుపరి ఆదేశాలు వచ్చే వరకు కార్పొరేషన్ కింద పేర్కొన్న తేదీకి ముందు పేర్కొన్న మునిసిపాలిటీలో అమలులో ఉన్న అదే నిబంధనలు మరియు షరతులపై పనిచేయడం కొనసాగించాలని స్పష్టంగా పేర్కొనబడింది. మరో మాటలో చెప్పాలంటే, కలకత్తా మునిసిపల్ కార్పొరేషన్ కింద ప్రతివాదితో సహా గార్డెన్ రీచ్ మునిసిపాలిటీ ఉద్యోగుల సేవా షరతులు మారలేదు. కలకత్తా మునిసిపల్ కార్పొరేషన్ ఏర్పాటు మరియు ఇంతకు ముందు పేర్కొన్న నాలుగు మున్సిపాలిటీల విలీనం అయి ఉన్నప్పటికీ, సిబ్బంది నమూనాలో వ్యత్యాసం మరియు మునుపటి మునిసిపాలిటీల పనితీరులో వ్యత్యాసాన్ని దృష్టిలో ఉంచుకుని, జాదవ్పూర్, సౌత్ సబర్బన్ మరియు గార్డెన్ రీచ్ యొక్క విలీన మునిసిపల్ యూనిట్లు తగిన నియమనిబంధనలను రూపొందించే వరకు కార్పొరేషన్ కింద 'యూనిట్లు'గా గుర్తించబడుతూనే ఉంటాయి. కలకత్తా మునిసిపల్ కార్పొరేషన్ కింద 4 వర్గాల విద్యా అధికారులు ఉండేవారు, అవి (1) వేతన శ్రేణి 610-1270 అసిస్టెంట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, (2) వేతన శ్రేణి 550-1470 నందు డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్, (3) వేతన శ్రేణి 660-1600 నందు విద్యా అధికారి మరియు (4) వేతన శ్రేణి 1100-1900 నందు సీనియర్ విద్యా అధికారి. గార్డ్ రీచ్ మున్సిపాలిటీకి 'ఎడ్యుకేషన్ ఇంచార్జ్'గా ప్రతివాది 380-910 వేతన శ్రేణిలో ఉన్నాడు, ఇది అసిస్టెంట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ 610-1270 వేతన శ్రేణి కంటే చాలా తక్కువ, అతనికి ఎడ్యుకేషన్ ఆఫీసర్ 'యూనిట్' అనే హోదాతో ఆ వేతన శ్రేణి ఇవ్వబడింది. అయితే, తాను కూడా విద్యా అధికారి అయినందున కార్పొరేషన్ యొక్క విద్యా అధికారికి ఉద్దేశించిన 660-1600 వేతన ప్రమాణానికి తనకు అర్హత ఉందని పేర్కొంటూ ఆ ప్రతివాది రిట్ పిటిషన్ను దాఖలు చేశారు. ఈ రిట్ పిటిషన్ అనుమతించబడినది మరియు దానిపై డివిజన్ బెంచ్ కు చేసిన అప్పీలు కొట్టివేయబడినది, ప్రస్తుత అప్పీలుకు ప్రాధాన్యత ఇవ్వబడింది.

అపీలుదారు తరపు న్యాయవాది, 1983 డిసెంబర్ 21 తేదిగల గవర్నర్ నోటిఫికేషన్ ను మా దృష్టికి తీసుకురావడంతో పాటు, దీనికి ఇప్పటికే సూచన చేయబడిన, 1985-86 సంవత్సరపు సర్క్యులర్ నంబర్ 31 మరియు 1985-86 సంవత్సరపు సర్క్యులర్ నంబర్ 35 అనే రెండు సర్క్యులర్లను కూడా మా దృష్టికి తీసుకువచ్చారు, ఇది వేతన శ్రేణి నిర్ధారణకు సంబంధించి వివాదంతో స్పష్టంగా వ్యవహరిస్తుంది.

జూన్ 29, 1985 తేదిగల సర్క్యులర్ నంబర్ 31 కింద మూడు యూనిట్లగా అధికారులు, ఉద్యోగులు, కార్మిక సిబ్బందితో సహా స్పష్టంగా సూచించబడింది. జాదవ్పూర్, సౌత్ సబర్బన్ మరియు గార్డెన్ రీచ్ (మునుపటి మునిసిపాలిటీలు) లో తేదీ 3.1.1984 లో మునిసిపాలిటీల సేవలో ఉన్నవారు మరియు ఆ తరువాత యూనిట్ల వేతన ప్రమాణాలలో నియమించబడి, ఇప్పటి వరకు సేవలో కొనసాగుతున్న వారు కూడా జాదవ్పూర్, సౌత్ సబర్బన్ మరియు గార్డెన్ రీచ్ యూనిట్లకు వరుసగా అనుబంధం (అనెక్షర్)-A, B & C కింద హోదాలు మరియు వేతన ప్రమాణాల ద్వారా సూచించిన విధంగా కలకత్తా మునిసిపల్ కార్పొరేషన్ కింద పోల్చదగిన పోస్టులు మరియు వేతన ప్రమాణాలలో ఉంచబడతారు, ఇది అనుబంధం (అనెక్షర్)- A, B & C లో చూపిన సిఫార్సు చేయబడిన హోదాలు మరియు వేతన ప్రమాణాల పరిధిలోకి రావడానికి వ్యక్తిగత ఉద్యోగి ఎంపికను ఉపయోగించడానికి లోబడి జూలై 1, 1985 నుండి అమలులోకి వస్తుంది. ప్రతివాది విషయానికొస్తే, ప్రతివాది గతంలో గార్డెన్ రీచ్ మునిసిపాలిటీ ఆమోదించిన 'ఎడ్యుకేషన్ ఇంచార్జ్'గా పనిచేసిన వ్యక్తి ఎడ్యుకేషన్ ఆఫీసర్ 'యూనిట్'గా ఉన్నాడు మరియు అతని వేతన శ్రేణి 610-1270 గా నిర్ణయించబడింది. 4.1.1984 నుండి 30.6.1985 మధ్య కాలంలో కలకత్తా మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని కొన్ని పోస్టులకు సంబంధించి హోదా మరియు/లేదా వేతన శ్రేణిలలో కొన్ని మార్పులు జరిగినందున నిర్వాహకుడి (అడ్మినిస్ట్రేటర్) ఆదేశాల మేరకు 1985 ఆగస్టు 7 న జారీ చేయబడిన సర్క్యులర్ నంబర్ 35/1985-86 జారీ చేయబడింది. ఆ సర్క్యులర్లో కూడా, గార్డెన్ రీచ్ మునిసిపాలిటీలో మునుపటి 'ఎడ్యుకేషన్ ఇంఛార్జ్' పోస్టు వరకు, పోల్చదగిన పోస్టులలో ఉద్యోగుల వేతనాన్ని నిర్ణయించేటప్పుడు, అదే నోటిపై చేయబడింది మరియు ఎడ్యుకేషన్ ఆఫీసర్ 'యూనిట్' హోదాతో 500-1360 వేతన శ్రేణి ఇవ్వబడింది. కానీ మునిసిపల్ కార్పొరేషన్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మాదిరిగానే ఎడ్యుకేషన్ ఆఫీసర్ 'యూనిట్' విధులు నిర్వర్తిస్తున్నాడని, కలకత్తా మునిసిపల్ కార్పొరేషన్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కు ఆమోదయోగ్యమైన 660-1600 వేతన శ్రేణినిమంజూరు చేయాలని మునిసిపల్ కార్పొరేషన్ యొక్క ఎడ్యుకేషన్ ఆఫీసర్, కార్పొరేషన్ ను ఆదేశించినట్లుగా సింగిల్ జడ్జి అభిప్రాయపడ్డారు. ఈ విషయాన్ని రికార్డుల్లో పరిశీలించి, ఇరుపక్షాల తరపు న్యాయవాది వాదనలు విన్న తర్వాత డివిజన్ బెంచ్ కూడా ఈ నిర్ణయాన్ని ధృవీకరించింది. ప్రతివాదికి 660-1600 వేతన శ్రేణిని ఇవ్వాలని కార్పొరేషన్ ను ఆదేశించడంలో సింగిల్ జడ్జితో పాటు హైకోర్టు డివిజన్ బెంచ్ కూడా తీవ్ర తప్పిదం చేసిందని మేము నిస్సందేహంగా నిర్ధారణకు వచ్చాము. విలీనానికి ముందు, గార్డెన్ రీచ్ మునిసిపాలిటీ కింద ఎడ్యుకేషన్ ఇన్చార్జ్గా ప్రతివాది 380-910 పే స్కేల్ను తీసుకుంటున్నారనే దానిపై ఎటువంటి

వివాదం లేదు, ఇది కలకత్తా మునిసిపల్ కార్పొరేషన్ క్రింద అసిస్టెంట్ విద్యా అధికారి వేతన శ్రేణి కంటే చాలా తక్కువ. గార్డెన్ రీచ్ మునిసిపాలిటీని కలకత్తా మునిసిపల్ కార్పొరేషన్లో విలీనం చేసిన తరువాత పూర్వపు మునిసిపాలిటీ ఉద్యోగులను ఏదైనా పోల్చదగిన పోస్టుకు బదులుగా నియమించాలనే ప్రశ్న తలెత్తింది. సర్క్యులర్ నెం.31 జారీ చేయబడింది మరియు ప్రతివాదికి విద్యా అధికారి 'యూనిట్' హోదాతో వేతన శ్రేణి మంజూరు చేయబడింది. పైన పేర్కొన్న సర్క్యులర్ గురించి పూర్తిగా తెలియక ఉన్నత న్యాయస్థానం కలకత్తా మునిసిపల్ కార్పొరేషన్ కింద విద్యా అధికారి పోస్టుకు స్వీకరించు 660-1600 వేతన శ్రేణిని ప్రతివాదికి మంజూరు చేసినట్లు తెలుస్తోంది. అటువంటి ఆదేశం ద్వారా ప్రతివాదికి రెండు క్రమానుగత శ్రేణి (హైరార్కి) ద్వారా పదోన్నతి ఇవ్వడమే కాకుండా కార్పొరేషన్ క్రింద ఉన్న ఇతర డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ల కంటే కూడా పదోన్నతి కల్పించబడతారు. మునుపటి గార్డెన్ రీచ్ మునిసిపాలిటీలో ప్రతివాది పొందుతున్న వేతనం మరియు అతని విధుల స్వభావాన్ని పరిగణనలోకి తీసుకుంటే, సర్క్యులర్ నంబర్.31 ను వర్తింపజేయడం ద్వారా అసిస్టెంట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్తో పోల్చదగిన అతని వేతనాన్ని నిర్ణయించడం ఏకపక్షంగా లేదా అహేతుకమైనదిగా చెప్పలేము, మరోవైపు దానిలో ఉన్న నిర్ణయం పూర్తిగా సమర్థనీయం అని పరిగణించాలి. మరోవైపు మునుపటి గార్డెన్ రీచ్ మున్సిపాలిటీలో ప్రతివాది తీసుకుంటున్న వేతన శ్రేణిని, దాని కింద ఆయన నిర్వర్తించిన విధులను పరిగణనలోకి తీసుకోవడంలో హైకోర్టు విఫలమైందని, కేవలం ఎడ్యుకేషన్ ఆఫీసర్ హోదా నుంచి ప్రతివాది కార్పొరేషన్ పరిధిలోని ఎడ్యుకేషన్ ఆఫీసర్ కు ఆమోదయోగ్యమైన వేతన శ్రేణికి అర్హుడని నిర్ధారణకు వచ్చింది. తప్పుడు ఆధారాలపై హైకోర్టు ఇచ్చిన తీర్పు, సంబంధిత అంశాలతో పాటు 1985-86 సర్క్యులర్ నెం.31ను పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల విద్యావంతులైన సింగిల్ జడ్జితో పాటు డివిజన్ బెంచ్ తీర్పు కూడా బలహీనంగా మారింది. ఈ పరిస్థితులలో మేము హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పును అలాగే సింగిల్ జడ్జి తీర్పును పక్కనపెడుతూ ప్రతివాది దాఖలు చేసిన రిట్ పిటిషన్ను కొట్టివేస్తున్నాము. ఈ యొక్క అప్పీలు అనుమతించబడినది. ఖర్చులు లేవు.

అప్పీలు అనుమతించబడినది.

అనువదించినవారు ARK.

అనువదించిన పేజీల సంఖ్య – 6.